మహిళలకు లర్నింగ్ లైసెన్స్‌ల అందజేత

లర్నింగ్ లైసెన్స్‌లు అందజేస్తున్న ఎంవీఐ విజయలక్ష్మి

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 24: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో మహిళల కోసం శుక్రవారం ప్రత్యేకంగా లర్నింగ్ లైసెన్స్ మేళా నిర్వహించారు. లైసెన్స్‌కు అర్హత సాధించిన మహిళలకు ఎంవీఐ విజయలక్ష్మి లైసెన్స్‌లు అందజేశారు. మార్చి 8వ తేదీ వరకు ప్రతి శుక్రవారం ఈ మేళా నిర్వహించనున్నట్లు విజయలక్ష్మి పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళా శిశుసంక్షేమాధికారి హైమవతి, ఏఎమ్‌వీఐ శ్రీలేఖ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

రైతు భరోసాకు దరఖాస్తులివ్వండి

రైతుభరోసా దరఖాస్తులు తీసుకుంటున్న ఏవో

రామాయంపేట, జనవరి 24: రైతుభరోసాకు రైతులు దరఖాస్తులు చేసుకోవాలని ఏవో రాజ్‌నారాయణ తెలిపారు. శుక్రవారం రామాయంపేట కార్యాలయంలో లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. గ్రామ, వార్డు సభల్లో దరఖాస్తు చేసుకోని వారు నేరుగా వ్యవసాయాధికారి కార్యాలయంలో అందజేయాలన్నారు.

ఘనంగా ఆర్టీసీ డ్రైవర్స్ డే

డ్రైవర్లను సన్మానిస్తున్న జిల్లా రావాణాధికారి వెంకటస్వామి

మెదక్ అర్బన్, జనవరి 24: మెదక్ ఆర్టీసీ డిపోలో ఎండీ సురేఖ ఆధ్వర్యంలో డ్రైవర్స్ డేను శుక్రవారం నిర్వహించారు. జిల్లా రావాణాధికారి వెంకటస్వామి హాజరై ప్రమదాలు జరగకుండా డ్రైవింగ్ చేసిన వారిని సన్మానించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

బాల్య వివాహాలను నిర్మూలించాలి

సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి జితేందర్

మెదక్ అర్బన్, జనవరి 24: బాల్యవివాహాలు నిర్మూలించాలని జిల్లా సీనియర్ సివిల్ న్యాయమూర్తి జితేందర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. బాలకార్మికులు, పిల్లల అక్రమ రవాణా, బాల్య వివాహాలు చేయకూడదని ఆయన తెలిపారు. చిన్న పిల్లలపై లైగింక నేరాలు, పోక్సో యాక్ట్, సెల్‌ఫోన్లు అతిగా వాడకూడదని సూచించారు. సదస్సులో సీడీపీవో సంధ్య, డీసీపీవో కరుణశీల, న్యాయవాదులు పాల్గొన్నారు.

మెదక్ చర్చిలో ప్రత్యేక ఐక్యత ప్రార్థనలు

ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 24: నేషనల్ కౌన్సిల్ ఆఫ్ చర్చెస్ ఇన్ ఇండియా ఆధ్వర్యంలో మెదక్ చర్చిలో దీపారాధన చేసి కొవ్వొత్తులు వెలిగించి శుక్రవారం ప్రత్యేక ఐక్యత ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల్లో మెదక్ బిషప్ రుబేన్ మార్క్, టీసీసీ చైర్మన్ పద్మారావు, ఫైనాన్సియల్ అడ్వయిజర్ విమల్ సుకుమార్, ఎన్‌సీసీఐ ప్రధాన కార్యదర్శి ఎబెనేజర్, పాస్టర్లు, చర్చి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

చిన్నశంకరంపేట, జనవరి 24: పరీక్షలు దగ్గర పడటంతో విద్యార్థులను ప్రత్యేక శ్రద్ధతో చదివిస్తున్నామని ఉపాధ్యాయులు తెలిపారు. చిన్నశంకరంపేట కళాశాలలో టెలిమానస్ కార్యక్రమంలో విద్యార్థులకు యోగా శిక్షకుడు సుబుద్ధి, ప్రణీత, వేణుమాధవ్ యోగా, ధ్యానం చేయించారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

శివ్వంపేట, జనవరి 24: మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని ఎంఈవో బుచ్యానాయక్ తెలిపారు. శుక్రవారం శివ్వంపేటలోని పాఠశాలను ఎంఈవో పరిశీలించారు. పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, మధ్యాహ్న భోజనం వడ్డించే కార్మికులు ఆప్రాన్లు ధరించాలన్నారు.

చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట, జనవరి 24: విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎంఈవో పుష్పవేణి సూచించారు. శుక్రవారం మండల వ్యాప్తంగా ఉన్న 43 పాఠశాలలకు వంట పాత్రలను అందజేశారు. ఆమె వెంట మడూర్, ధర్పల్లి, చందంపేట, మిర్జాపల్లి కాంప్లెక్స్ హెచ్‌ఎంలు ఉన్నారు.

వంటపాత్రలు అందజేస్తున్న ఎంఈవో

గ్రామసభల్లో గందరగోళం

- నిలదీతల మధ్య ముగిసిన గ్రామసభలు
- నాలుగో రోజు అదే పరిస్థితి
- మెదక్ జిల్లాలో గ్రామసభల్లో అధికారులను నిలదీసిన ప్రజలు
- మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని చెబుతున్న ఉన్నతాధికారులు



కొల్చారం: అనర్హులకేనా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంటూ ప్రశ్నిస్తున్న యువకుడు

పెద్దశంకరంపేట గ్రామసభలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

మెదక్, జనవరి 24: (నమస్తే తెలంగాణ): ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామ, వార్డు సభలు శుక్రవారం నాలుగో రోజూ గందరగోళంగా మారాయి. సభల్లో లబ్ధిదారులు అధికారుల నిలదీతల మధ్య ముగిశాయి. ఇందిరమ్మ ఇండ్లు, రైతుభరోసా, రేషన్ కార్డుల జాబితాను చదివి వినిపించారు. అందులో అర్హులైన వారికి మంజూరు కాలేదని ప్రజలు అధికారులను నిలదీశారు. కాంగ్రెస్ నాయకులకు మాత్రమే ఇండ్లు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. జాబితాలో పేర్లులేని వారు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు సూచించారు. జిల్లాలోని కొల్చారం గ్రామసభలో లొల్లిలొల్లి, అనర్హులకే ఇండ్లు కేటాయించారని అధికారులతో ప్రజలు వాగ్వాదానికి దిగారు. శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన రైతులు తమకు రుణమాఫీ ఎందుకు కాలేదని, పింఛన్ డబ్బులు అకౌంట్లోకి పడితే హోల్డ్‌లో పెట్టడంపై దొంతి గ్రామ యూనియన్ బ్యాంకు ఎదుట నిరసన చేసి, మేనేజర్ అమృత పాఠక్‌కు నిలదీశారు.

అధికారులను నిలదీసిన ప్రజలు

కొల్చారం, జనవరి 24: కొల్చారం, పైతర, చిన్నఘనపూర్, పోతంశెట్టిపల్లి పంచాయతీల్లో నిర్వహించిన గ్రామసభలు గందర గోళంగా ముగిశాయి. పైతరలో ఏవో శ్వేతా కుమారి, ఘనపూర్‌లో డిప్యూటీ తహసీల్దార్ నాగవర్ధన్, పోతంశెట్టిపల్లిలో ఎంపీడీవో కృష్ణవేణి, కొల్చారంలో తహసీల్దార్ గఫర్ మియా ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. పైతరలో ఇందిరమ్మ ఇండ్ల జాబితాను పంచాయతీ కార్యదర్శి ఇష్టారీతిలో తయారు చేశారని, ఆయన గ్రామంలో పర్యటించలేదని ఆరోపించారు. గ్రామంలో ఎక్కడి మురుగు అక్కడే నిలిచి ఉన్నదని ఆయనతో వాగ్వాదానికి దిగారు. పోతంశెట్టిపల్లిలో అర్హులకు ఇండ్లు రాలేవని ప్రజలు గగ్గోలు పెట్టడంతో గందరగోళ పరిస్థితి నెలకొన్నది. కొల్చారంలో మొదట ఇందిరమ్మ ఇండ్ల జాబితా ప్రకటించగానే ప్రజల నుంచి తీవ్ర అసహనం ఎదురైంది. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో అనర్హులకే లబ్ధి చేకూరిందని ప్రజలు ఆరోపించారు. కొందరు ఒంటరి మహిళలు దూసుకొచ్చి ఇందిరమ్మ ఇండ్లకు తమను ఎంపిక చేయకపోవడంపై తహసీల్దార్‌ను నిలదీశారు. మిగితా జాబితా చదువకుండానే అధికారులు చేతులెత్తేశారు. అనర్హులను లబ్ధిదారులుగా ఎట్లా ఎంపిక చేస్తారని ప్రజలు నిలదీయడంతో సర్వేలో తప్పులు దొర్లాయని చెప్పడం గమనార్హం. పథకాలు అందని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కరెంటు రాజాగౌడ్, సీహెచ్ కృష్ణ, చిన్నరాములు, నాగయ్య, పాల్గొన్నారు.

రసాభాసగా పెద్దశంకరంపేట గ్రామసభ

పెద్దశంకరంపేట, జనవరి 24: పెద్దశంకరంపేటలోని పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభ రసాభసగా మారింది. అర్హులైన వారికి రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు రాకపోవడంతో ఎందుకు మంజూరు కాలేవని అధికారులను ప్రజలు నిలదీశారు. అర్హులంరూ మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ గ్రేసీబాయి సూచించారు.

ముగిసిన వార్డు సభలు

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 24: ప్రజాపాలనలో భాగంగా ఈనెల 21 నుంచి ప్రారంభమైన వార్డు సభలు జిల్లా కేంద్రంలో శుక్రవారంతో ముగిశాయి. రైతుభరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం 26, 27, 28, 29, 30, 31, 32 వార్డుల్లో సభలు నిర్వహించారు.

మోసపూరిత హామీలతో అయోమయంలో ప్రజలు

- అర్హులైన ప్రతీ కుటుంబానికి ఆత్మీయభరోసా ఇవ్వాలి
- ఇందిరమ్మ ఇళ్లు గ్రామసభలో తేల్చకుండా గ్రామంలో ప్రజలకు పంచాయతీ పెడతున్నారు
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



కౌడిపల్లిలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి



కొల్చారంలో సీఎం సహాయ నిధి చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

కౌడిపల్లి, జనవరి 24 : మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి నేడు ప్రజలను అయోమయానికి గురిచేస్తూ కాలయాపన చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి భగ్గుమన్నారు. శుక్రవారం కౌడిపల్లిలో విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో రూ.15వేలు ఇస్తామన్న హామీ ఏమైందన్నారు. అర్హులకు ఇందిరమ్మ ఇల్లు అని నేడు గ్రామసభలు ఏర్పాటు చేసి కులగణన సర్వేలో దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు చదువుతున్నారే తప్పా అర్హులను ఎంపిక చేయలేదన్నారు. ఇందిరమ్మ ఆత్మీయభరోసా పేరుతో రూ.12వేలు ఇస్తామని చెప్పి, నేడు జాబుకార్డుకు లింకుపెట్టి ఉపాధి పథకంలో కనీసం 20రోజులు పనిచేసి ఉండాలని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. సమావేశంలో మాజీ ఎంపీపీ రాజునాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సార రామాగౌడ్, సీనియర్ నాయకుడు చిలుముల దుర్గారెడ్డి, ప్రవీణ్‌కుమార్, అమర్‌సింగ్, పోల నవీన్, సందీప్, రవిసాగర్, బీస పురుషోత్తం, సంగప్ప, సామ్యనాయక్, గొర్రె రవి, సుధాకర్, మాధవరెడ్డి, చంద్రశేఖర్‌గుప్తా, రాజు ఉన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం

కొల్చారం, జనవరి 24: సీఎం సహాయ నిధి పేదల పాలిట వరమని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని సంగాయిపేట్ గ్రామానికి చెందిన గోపాల్ ఇటీవల కరెంట్ షాక్‌తో మృతిచెందాడు. విద్యుత్ శాఖ నుంచి విడుదలైన రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును ఎమ్మెల్యే శుక్రవారం బాధిత కుంటుంబానికి అందజేశారు. మండల వ్యాప్తంగా మరో 30 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గౌరీశంకర్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మంజుల, సీడీసీ మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, ముత్యం గారి సంతోష్, కరెంటు రాజాగౌడ్, ముత్యం ప్రవీణ్ కుమార్, రవితేజ రెడ్డి, యాదాగౌడ్ పాల్గొన్నారు.

దుర్గమ్మ సేవలో ఎమ్మెల్యే

పాపన్నపేట, జనవరి 24: నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాల క్ష్మారెడ్డి ఏడుపాయల వనదుర్గాభవానీ అమ్మవారిని శుక్రవారం దర్శించుకున్నారు. అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవస్థానం సిబ్బంది సూర్యశ్రీనివాస సత్కరించారు.

అతి వేగం అనర్థదాయకం

- ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
- ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలి
- కలెక్టర్ రాహుల్ రాజ్

మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 24: వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని కలెక్టరేట్ నుంచి నర్సాపూర్ ఎక్స్ రోడ్డు వరకు హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఎస్పీ ఉదయ్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అతి వేగాన్ని నియంత్రించాలన్నారు. వాహనాలకు సంబంధించి అన్ని పత్రాలు, బీమా కలిగి ఉండాలన్నారు. ఎస్పీ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ నిబంధనలు పాటించి నడిపితే ప్రమాదాలను నివారించవచ్చన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. జిల్లాలో హెల్మెట్ లేనిదే పెట్రోల్ పోయరాదని, దీనికి సంబంధించిన మార్గదర్శకాలు తయారు చేసి కలెక్టర్‌కు అందజేస్తామన్నారు. ర్యాలీలో అదనపు కలెక్టర్ నగేశ్, జిల్లా రవాణాధికారి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవవానికి పకడ్బందీగా ఏర్పాట్లు

మెదక్, జనవరి 24 (నమస్తే తెలంగాణ): గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని అధికారులకు కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల ద్వారా శకటాలు ఏర్పాటు చేయాలన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులు, అధికారులకు ప్రశంసా పత్రాలు అందించడానికి జాబితా ఇవ్వాలని సూచించారు. వేడుకలకు సంబంధించి ప్రొటోకాల్ పాటిస్తూ అతిథులు కూర్చోడానికి అనువుగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ నగేశ్ పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో తప్పుల్లేకుండా నమోదు చేయాలి

మెదక్ రూరల్, జనవరి 24: ఆన్‌లైన్‌లో తప్పులు లేకుండా డేటా నమోదు చేయాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. హవేళీఘన్‌పూర్ మండల కేంద్రంలోని రైతువేదిక, డైట్ కళాశాల, తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సర్వే పరిశీలన అభ్యంతరాల దరఖాస్తుల డేటా నమోదును కలెక్టర్ పరిశీలించారు. గ్రామసభలో ప్రతి దరఖాస్తు వివరాలను తప్పుల్లేకుండా నమోదు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవిశ్వర్ గౌడ, తహసీల్దార్ సింధు రేణుక ఉన్నారు.

'బేటీ బచావో- బేటీ పడావో'కు పదేండ్లు

చేగుంట, జనవరి 24: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన బేటీ బచావో, బేటీ పడవో కార్యక్రమానికి పదేండ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని చేగుంట, నార్సింగి, రెడ్డిపల్లి తదితర గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం చేశారు. అంగన్‌వాడి టీచర్లు సురేఖ, రేణుక పాల్గొన్నారు.

కేజీబీవీలో జాతీయ బాలికల దినోత్సవం

పెద్దశంకరంపేట, జనవరి 24: పెద్దశంకరంపేటలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు లోగోను ముగ్గులతో అలంకరించారు. బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని కేజీబీవీ ప్రత్యేక అధికారి విజయ్ ఆకాంక్షించారు.

బాలికలు అత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి

శివ్వంపేట, జనవరి 24: ఆడపిల్లలు అత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని సీడీపీవో హేమభార్గవి అన్నారు. శుక్రవారం మండలంలోని గూడురు కేజీబీవీలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంపై అవగాహన కల్పించారు. బాలికలు విద్యతోనే అన్ని రంగాల్లో రాణించవచ్చని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సీడీపీఓ హేమభార్గవి తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంతోష, ప్రిన్సిపాల్ మంజుల ఉన్నారు.

బంగారం చోరీ చేసిన నిందితులకు రిమాండ్

రామాయంపేట, జనవరి 24: వృద్ధురాలికి మాయమాటలు చెప్పి ఇద్దరు వ్యక్తులు బంగారం చోరీ చేసిన ఘటన రామాయంపేటలో రెండు రోజుల క్రితం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. తొనిగండ్ల గ్రామానికి చెందిన జంగంపల్లి బీరవ్వ బుధవారం రామాయంపేటలో పనులు ముగించుకుని వెళ్లే క్రమంలో సిద్దిపేట రోడ్డులో సుధాకర్, మెట్టు విజయ్ ఆమెకు దవాఖానలో మందు, గోలీలు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి బంగారు గుండ్లు దొంగిలించారు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు రామాయంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు సీసీ పుటేజీల ఆధారంగా పరిశీలించారు. ఇద్దరు వ్యక్తులను శుక్రవారం రామాయంపేట బస్టాండులో పట్టుకున్నారు. దీంతో ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

మురుగు కాల్వలో వ్యక్తి..

నాగారం మల్లేశం

నర్సాపూర్, జనవరి 24: వారం రోజుల క్రి తం అదృశ్యమైన వ్యక్తి నర్సాపూర్‌లోని ఓ మురుగు కాల్వలో ప డి ఉన్నాడు. వివరాల్లోకి వెళ్లితే మెదక్ మండలం అవుసులపల్లి గ్రామానికి చెందిన నాగారం మల్లేశం వారం రోజుల నుంచి కనపడకుండా పోయాడు. అతడి కుటుంబ సభ్యులు మెదక్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. శుక్రవారం నర్సాపూర్‌లోని హైదరాబాద్ మార్గంలో గల హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఎదుట గల మురుగు కాల్వ మ్యాన్‌హోల్ నుంచి అతడి చేతి వేళ్లు బయటకు రావడాన్ని స్థానికులు గమనించారు. వెంటనే మ్యాన్‌హోల్‌ను తొలిగించి ఆ వ్యక్తిని బయటకు తీశారు. ఆ వ్యక్తి వారం రోజుల క్రితం తప్పిపోయిన నాగారం మల్లేశంగా పోలీసులు గుర్తించారు. ఈ విషయంలో ఎస్సై లింగంను వివరణ కోరగా మల్లేశానికి మతిస్థిమితం లేదని, పూర్తి వివరాలు చెప్పడం లేదని తెలిపారు.

ఏఈపై చర్యలు చేపట్టాలంటూ ఆందోళన

రామాయంపేట విద్యుత్ కార్యాలయంలో లక్ష్మాపూర్ గ్రామస్తుల ఆందోళన

రామాయంపేట, జనవరి 24: గ్రామంలో రైతులు, గృహ వినియోగదారుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడని, ఏఈ తిరుపతిరెడ్డి తమకు క్షమాపణ చెప్పాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. శుక్రవారం రామాయంపేటలోని ఏఈ విద్యుత్ కార్యాలయం ఎదుట లక్ష్మాపూర్ రైతులు, గ్రామస్తులు ఆందోళన చేశారు. లక్ష్మాపూర్ గ్రామానికి విద్యుత్ బిల్లుల వసూలుకు వచ్చిన ఏఈ ఇంటి బిల్లు కట్టనందుకు నానా బూతులు తిట్టాడని, ఇష్టానుసారంగా మాట్లాడారని గ్రామస్తులు తెలిపారు. తన సిబ్బందితో మీటర్లను ధ్వంసం చేయడమే కాకుండా బిల్లులు కట్టకపోతే విని యోగదారులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించినట్లు పేర్కొన్నారు. ఏఈ తమకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఏఈ వివరణ కోరగా పెండింగ్ బిల్లులు కట్టాలని అడిగామే గాని , ఎలాంటి అసభ్యకర మాటలు మాట్లాడలేదని, దాడులు చేయలేదని తెలిపారు.

శీలాంపల్లి అంగన్‌వాడీలో ఆయానే టీచర్

చిన్నారితో ఆయా

చిలిపిచెడ్, జనవరి 24: శీలాంపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేం ద్రంలో ఒకే చిన్నారి. ఆ చిన్నారికి అంగన్‌వాడీ టీచర్, ఆయా ఇద్దరు ఉన్నారు. కానీ ఆ టీచర్ ఎప్పుడూ అందుబాటులో ఉండదు. కేంద్రానికి రాదు. ఆ చిన్నారికి రోజూ ఆయా ఇంటి నుంచి తీసుకొచ్చి ఆటలు ఆడిస్తూ, భోజనం పెడుతుంది. ఇంటికి పంపిస్తుంది.

విద్యార్థుల ఆపార్ నమోదు చేయాలి

రామాయంపేట, జనవరి 24: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా వారి డాటాను నమోదు చేయాలని ఎంఈవో శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం ఆపార్ నమోదు ప్రక్రియను చేపట్టిందని, విద్యార్థులను అపార్‌లో నమోదు చేయాలన్నారు. ఆపార్ నమోదుకు ఈనెల 30వ తేదీ చివరి అని తెలిపారు.

రూ.లక్షతో బగలాముఖి శక్తిపీఠం ప్రధానగేటు



శివ్వంపేట, జనవరి 24: గూడురు గ్రామానికి చెందిన శక్తిపీఠం అడ్మినిస్ట్రేటర్ సూర్యంకుమార్ దంపతుల చిన్నకుమార్తె జిన్నారం పెద్దగొని సృజని రూ.లక్ష సొంతఖర్చులతో బగలాముఖి శక్తిపీఠం శక్తిపీఠం ప్రధాన ద్వారం నాలుగు గేట్లు ఏర్పాటు చేయించారు. ఉపాసకులు వెంకటేశ్వరశర్మ ప్రత్యేక పూజలు చేసి శుక్రవారం ప్రారంభించారు.

ఏఐవోసీడీ ఆధ్వర్యంలో రక్తదానం

రక్తదానం చేస్తున్న దాతలు

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 24: ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని హెల్ప్ దవాఖానలో శుక్రవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పలువురు రక్తదానం చేశారు. ఏఐవోసీడీ ఏర్పడి 50 ఏండ్ల సందర్భంగా ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ రాజశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో బాధ్యులు రాజు, సంగమేశ్వర్, యాదగిరి, రాగం శ్రీనివాస్, సుభాష్ చంద్రబోస్, శ్రీనివాస్ శర్మ పాల్గొన్నారు.

27న ఓపెన్ స్కూల్ ఫైనల్ షెడ్యుల్ విడుదల

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 24: తెలంగాణ ఓపెన్ స్కూల్‌లో ఇంటర్, టెన్త్ ప్రవేశాలకు దరఖాస్తులను ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు విడుదల చేసినట్లు అసిస్టెంట్ కోఆర్డినేటర్ లక్ష్మికాంతం తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న అనంతరం అవసరమైన ధ్రువపత్రాలను సంబంధిత సెంటర్‌లో అందజేయాలన్నారు.

నార్లపూర్‌లో ఉచిత పశువైద్య శిబిరం

నిజాంపేట, జనవరి 24: నార్లపూర్‌లో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని మండల పశు వైద్యాధికారి మౌనిక శుక్రవారం ప్రారంభించారు. పశువుల్లో గర్భకోశ వ్యాధి నివారణ పరీక్షలు నిర్వహించారు.

టీబీ నిర్ధారణ పరీక్షలు

శివ్వంపేట, జనవరి 24: శివ్వంపేట పీహెచ్‌సీలో టీబీ నిర్ధారణ పరీక్షలను జాతీయ క్షయ నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. మండలంలోని 170 మందికి చాతి ఎక్స్‌రే తీశారు.

ఎల్ ఈడీ లైట్లు అందజేత

శివ్వంపేట, జనవరి 24 : మండలంలోని పోతులబొగుడ గ్రామానికి రూ.15 వేల విలువ చేసే ఎల్‌ఈడీ లైట్లను పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి శుక్రవారం అందజేశారు. కొంతాన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆటలపోటీల నిర్వహణకు రూ.2 వేలు, హై స్కూల్‌కు రూ.4వేలు అందజేశారు.

నేటి నుంచి నర్సాపూర్‌లో ధ్యానోత్సవం

నర్సాపూర్, జనవరి 24: నర్సాపూర్‌లోని టీటీడీ కల్యాణ మండపంలో ఈ నెల 25, 26, 27 తేదీల్లోక్ ధ్యానోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వరప్రసాద్, శ్రీనివాస్, అశోక్ తెలిపారు. 15 ఏండ్లు దాటిన వారంతా ఆహ్వానితులేసేనన్నారు.

పులిహోర ప్యాకింగ్ మిషన్ వితరణ

పాపన్నపేట, జనవరి 24: హైదరాబాద్‌లోని కూకట్‌పల్లికి చెందిన శ్రీకాంత్, సుష్మ దంపతులు కుటుంబసభ్యులతో కలిసి దుర్గమ్మ ఆలయానికి పులిహోర ప్యాకింగ్ మిషన్‌ను శుక్రవారం బహూకరించారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకుడు శంకర్‌శర్మ తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

పాస్‌పోర్ట్ పోయినది
RUPALI PAWAN DESHPANDE, W/o. Pawan Deshpande, H.No. 302, Green Home, రంగదాంపల్లి, సిద్దిపేట అర్బన్, జిల్లా సిద్దిపేట అనునాకు సంబంధించిన పాస్‌పోర్ట్ నెంబర్: L9235376 గలది సిద్దిపేట పాతబస్టాండ్ నుండి RTA ఆఫీస్‌కు వెళుతున్నక్రమంలో పోయినది. ఎవరికైనా దొరికినచో సంప్రదించగలరు.
Cont: 9717716333

WANTED
★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327009-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచ